# నవభూమి హైదరాబాద్

10 జూన్ ,2025 మంగళవారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# ముగిసిన చేప ప్రసాదం


- 5 కౌంటర్ల ద్వారా బత్తిని కుటుంబసభ్యులు, వాలంటీర్లు చేప ప్రసాదం పంపిణీ
- చేప ప్రసాదం ముగింపు సమయానికి 59,231 కొర్రమీను చేప పిల్లలను విక్రయం
- 10 వేల మందికిపైగా శాఖాహారులకు బత్తిని కుటుంబసభ్యులు ప్రత్యేకంగా బెల్లం మందు పంపిణి
- చేప ప్రసాదం కోసం నేపాల్, అమెరికాకు చెందిన పలువురు ఆస్తమా రోగులు రాక

**సుల్తాన్ బజార్-నవభూమి:** మృగశిర కార్తె సందర్భంగా బత్తిని కుటుంబం నిర్వహిస్తున్న చేప ప్రసాదం పంపిణీ ముగిసింది. బత్తిని కుటుంబసభ్యుల నేతృత్వంలో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం ఉదయం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేప ప్రసాదం పంపిణీ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 35 కౌంటర్ల ద్వారా బత్తిని కుటుంబసభ్యులు, వాలంటీర్లు చేప ప్రసాదం పంపిణీ చేశారు.



ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన చేప ప్రసాదం పంపిణీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాల నుంచి చేపే ప్రసాదం కోసం ప్రజలు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుంటుండటంతో 24 గంటలు నిర్వహించాల్సిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం 3 గంటల వరకు పొడిగించారు. చేప ప్రసాదం ముగింపు సమయానికి 59,231 కొర్రమీను చేప పిల్లలను విక్రయించినట్లు మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, సుజాత తెలిపారు. దీంతో పాటు సుమారు 10 వేల మందికిపైగా శాఖాహారులకు బత్తిని కుటుంబసభ్యులు ప్రత్యేకంగా బెల్లం మందును పంపిణీ చేసినట్లుగా బత్తిని హరినాథ్ కుమార్తె హరితనంద తెలిపారు. మొత్తంగా చేప ప్రసాదం ముగింపు సమయానికి 30 గంటల్లో 70 వేల మంది చేప ప్రసాదం స్వీకరించినట్లు సమాచారం.

చేప ప్రసాదం కోసం దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు నేపాల్, అమెరికాకు చెందిన పలువురు ఆస్తమా రోగులు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని చేప ప్రసాదం స్వీకరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం లభించని వారికి దూద్‌బౌలి, కవాడిగూడ, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లోని బత్తిని వారి నివాసాల్లో రెండో రోజుల పాటు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు బత్తిని కుటుంబసభ్యులు తెలిపారు.



# మాన్‌సూన్ పనులు హైడ్రాకు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

జీహెచ్ఎంసీ నుంచి మరిన్ని అధికారాలు హైడ్రా ఆధీనంలోకి వెళ్లాయి. హైడ్రా ఏర్పాటుతో ఈవీడీఎం విభాగం జీహెచ్ఎంసీ నుంచి బదలాయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను జీహెచ్ఎంసీ నుంచి తొలగించారు. ఈ పనులను హైడ్రా పరిధిలోకి తీసుకువస్తూ సోమవారం పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు హైడ్రా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ పనులకు త్వరలో టెండర్లు పిలిచి మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను చేపట్టింది. కాగా, ఇటీవల జీహెచ్ఎంసీ రూ.11 కోట్లతో మాన్‌సూన్ ఎమర్జెన్సీ, ఇన్‌స్టంట్ రిపేర్స్ టీమ్ (వెహికల్స్ అండ్ మ్యాన్‌పవర్) టెండర్లలో గోల్‌మాల్ జరగడం, ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాయడంతో వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలోనే సీఎం సైతం ఒకింత ఆగ్రహం వ్యక్తం చేయడం, వెనువెంటనే జీహెచ్ఎంసీ నుంచి హైడ్రా పరిధిలోకి మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను అప్పగించడం గమనార్హం.వర్షాకాల సమస్యలను సమర్థవంతంగా నిర్వహించడం లో గ్రేటర్ డిస్కం, జీహెచ్ఎంసీ, పోలీస్, జలమండలి, హైడ్రా శాఖలు అత్యంత కీలకం. అయితే ఇప్పటికే వర్షాలు పడుతున్న దరిమిలా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ సరిగా లేక లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. వాస్తవంగా జీహెచ్ఎంసీ ప్రతి ఏటా మే చివరి వారం నాటికల్లా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ అమలుకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి. ప్రతి ఏటా దాదాపు రూ.33 కోట్లతో మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ చేపట్టాల్సి ఉంది.ఏరియాల వారీగా 140 బృందాలు, ప్రత్యేక వాహనాలు, స్టాటిక్ లేబర్స్, మినీ మొబైల్ మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ఐఆర్టీ పనులకు ఇప్పటికే టెండర్లు పిలవాల్సిన అధికారులు జాప్యం చేశారు. తాజాగా హైడ్రాకు ఈ పనులు అప్పగించడం, టెండర్ ద్వారా ఈ పనులను అప్పగించడం, తక్కువ సమయంలో ఇతర శాఖల సమన్వయం ఏ మేర సాధ్యమవుతుందో చూడాలి.


# కాలి బూడిదైన వేలకొలది చేపలు

- స్థానిక మత్స్యకారులే చేపలను కాల్చివేసినట్లు ప్రకటన
- దహనం చేసిన చేపలు.. పర్యావరణానికి ముప్పు అయిన డెవిల్ ఫిష్
- చర్లపల్లి చెరువులో పెరుగుతున్న రాక్షసి చేపల సంతతి
- డెవిల్ ఫిష్ మంచినీటి చేపల్ని తినేస్తుండటంతో డెవిల్ ఫిష్ చేపలను పట్టి, దహనం చేసినట్లు మత్స్యకారుల వెల్లడి



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగరంలోని సుందరమైన చర్లపల్లి చెరువు తీరంలో ఆదివారం ఉదయం కాలి బూడిదైన వేలకొలది చేపల అవశేషాలు కనిపించాయి. సగం కాలిపోయిన కొన్ని చేపలు చెరువు నీటిలోకి తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించటం కనిపించింది. ఈ చేపలను స్థానిక మత్స్యకారులే కాల్చివేశారు. దానికి కారణాలు కూడా వెల్లడించారు. దహనం చేసిన చేపలు.. పర్యావరణానికి ముప్పు అయిన డెవిల్ ఫిష్ (రాక్షసి చేపలు) అని చెప్పారు. ఇవి చెరువులో మంచినీటి చేపల్ని తినేస్తుండంటంతో వాటిని పట్టి కాల్చినట్లు తెలిపారు. గత కొన్ని నెలలుగా చర్లపల్లి చెరువులో ఈ రాక్షసి చేపల సంతతి విపరీతంగా పెరిగిందని అన్నారు. అవి మంచినీటి చేపల్ని తినేస్తుండటంతో మరో మార్గం లేక వాటిని పట్టి దహనం చేసినట్లు చెప్పారు.'కొన్ని నెలల క్రితం ప్రభుత్వ అధికారులు మాకు చేప పిల్లలను ఇచ్చారు. చాలా ఆశతో వాటిని చెరువులో వదిలాం. అయితే రాక్షసి చేపలు లార్వా రూపంలో చెరువులోకి వచ్చాయి. అవి మంచినీటి చేపల్ని పూర్తిగా తినేశాయి. ప్రస్తుతం చెరువులో మంచినీటి చేపలు లేవు. కేవలం వేలకొద్దీ రాక్షసి చేపలు మాత్రమే ఉన్నాయి. అందుకే వీటిని పట్టి తగులబెట్టాల్సి వచ్చింది. ఇది తప్ప మాకు మరో మార్గం కనిపించలేదు.' అని చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, కార్యదర్శి విజయ్ కుమార్ వివరించారు. హైదరాబాద్‌లోని లాబొరేటరీ ఆఫ్ కన్జర్వేషన్ ఆఫ్ ఎండేంజర్డ్ స్పీసీస్‌ఈ చేప జాతి గురించి వివరించింది. పరిశోధన ప్రకారం. ఈ జాతి చేపల్ని మనదేశంలోకి అలంకరణ కోసం, అక్వేరియంలను శుభ్రం చేసేందుకు తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జాతి చేపలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా తూర్పు కనుమలలోని 60-65 శాతం జల వనరులకు విస్తరించింది. రాక్షసి చేపలు.. చెరువులు, కుంటల్లోని స్థానిక చేపలను వేటాడటం, కీలకమైన ఆక్సిజన్‌ను ఎక్కువగా వినియోగించటం వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.రాక్షసి చేపలు అత్యంత ఆకలిగొన్న సర్వభక్షకాలు, ఇవి స్థానిక చేప జాతులను, చేప గుడ్లను, చనిపోయిన కళేబరాలను కూడా తింటాయి. ఇది సహజ ఆహారపు గొలుసు పర్యావరణ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుంది. స్థానిక చేపల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తుంది. ఇవి నీటిలో కరిగిన ఆక్సిజన్‌ను మొత్తం వినియోగిస్తాయి. తక్కువ ఆక్సిజన్ పరిస్థితులను సృష్టిస్తాయి. ఇది ఇతర జల జీవనానికి హానికరం. రాక్షసి చేపలు వాటి భయంకరమైన పదునైన పళ్లతో, బలమైన కవచ శరీరాలతో ఉంటాయి. ఇవి మత్స్యకారుల వలకు చిక్కుకున్నప్పుడు వలలను కొరికేసి దెబ్బతీస్తాయి. వాటిని మార్కెట్‌లో ఎవరూ కొనరు. వాటి వల్ల

## హైదరాబాద్‌లో 26 నుంచి బోనాల పండుగ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** జంట నగరాలు బోనాల పండగకు మరొక్కసారి సిద్ధమవుతున్నాయి. బోనాల పండగకోసం ప్రభుత్వం రూ.20కోట్లు కేటాయించింది. తొలుత జూన్-26న గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనం సమర్పిస్తారు. జులై-1న బల్కంపేట, 13న సికింద్రాబాద్ (లష్కర్), జులై-20న లాల్ దర్వాజ సింహవాహిన అమ్మవారి బోనాలు ఉండనున్నాయి.

## కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చానన్న హరీశ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన తర్వాత విలేకరులతో మాట్లాడారు.సచివాలయం సమీపాన ఉన్న బూర్గుల రామకృష్ణారావు భవనంలో కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోస్ కార్యాలయం ఉంది.జస్టిస్ ఘోస్ కమిషన్ విచారణకు హాజరైన హరీష్ రావు,ఆ తర్వాత మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,డాక్టర్ లక్ష్మారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్,చింతా ప్రభాకర్, బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ సంజయ్, కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, పార్టీ ప్రముఖులు దేవీప్రసాద్ రావు, డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,పద్మా దేవేందర్ రెడ్డి,వాసుదేవ రెడ్డి, డాక్టర్ చిరుమళ్ల రాకేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్,కోతి కిశోర్,వెంకటేశ్వర రెడ్డి, ఉపేంద్రాచారి,వై.సతీష్ రెడ్డి తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.



### ఘనంగా జేఏసీ నాయకులు

# బల్గర్ సందీప్ పుట్టినరోజు వేడుకలు

**కూకట్‌పల్లి, జూన్ 9 (నవభూమి ప్రతినిధి) :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బల్గర్ సందీప్ పుట్టినరోజు వేడుకలు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జేఏసీ రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయి నేతలు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విధ్యార్థులు బల్గర్ సందీప్‌ను శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జే ఎన్ టి యు జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్లు దాస్యం విక్రాంత్, రెంటల తేజ, అభిరామ్, యూనివర్సిటీ ప్రెసిడెంట్ అదిమల్ల పవన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు సుకుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వేణు, జాయింట్



సెక్రటర్లు నయన్, సిద్ధార్థ్, ఆర్గనైజింగ్ సెక్రటర్లు రాము, అభిరామ్ రెడ్డి, కోఆర్డినేటర్లు కార్తీక్, గోపినాథ్, శుభాశీష్, సాయి ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహిళా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఝూష్ణవి, సెక్రటరీ శిరీష, వాసవి, అలాగే విద్యార్థి నాయకులు సన్నీ ఇమాన్యుల్, బెనర్జీ, అరవింద్ తదితరులు హాజరయ్యారు.

### తులసి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త అధ్యక్షుడికి

# వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందన

◆ **కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ**

**కూకట్‌పల్లి, జూన్ 9, (నవభూమి ప్రతినిధి) :** అల్లాపూర్ డివిజన్‌లోని తులసి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అంకిత్ సింగ్ ఎన్నికైన సందర్భంగా ఆయన మిత్రబృందంతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతూ వడ్డేపల్లి రాజేశ్వరరావు శాలువాతో సన్మానించారు. అసోసియేషన్ నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించిన రాజేశ్వరరావు, తులసి నగర్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కాలనీ ప్రజల సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులతో సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అంకిత్ సింగ్ మాట్లాడుతూ%ా% తులసి నగర్‌ను ఆదర్శవంతమైన కాలనిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యక్షంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, యువత, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.



### నేరేడ్‌మెట్‌లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం నిర్మాణం పూర్తయి

# 100 ఏళ్ళ అయినా సందర్భంగా రాజగోపురం నిర్మాణం

◆ **ఆలయ రాజగోపురం నిర్మాణ ఆదాయ - ఖర్చులను ఏకగ్రీవంగా ఆమోదించిన ఆలయ కమిటీ**

◆ **మరోరెండు తీర్మానాలను ఆమోదించిన ఆలయకమిటీ** ◆ **పత్యేకంగా జరిగిన కమిటీ సమావేశం**

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** నేరేడ్ మెట్ లోని ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ సమావేశం ఆదివారం ఆలయ అధ్యక్షులు బి ఎం రాజారామ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆలయ రాజగోపురం నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేయించడంలో విశేషంగా కృషి చేసిన జిఎం రమేష్, గంగాధరి కృష్ణ, బి ఎం రాజారాం, ఏ రాజు, బి సువర్ణ లక్ష్మి, సామల సత్యనారాయణ, వేదవ్రత్, ఆలయ కమిటీ మేనేజర్ నవీన్ కుమార్ లను ప్రత్యేకంగా సమావేశంలో కరతాళ ధ్వనులతో చప్పట్లు కొడుతూ అభినందించారు.ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయం ముందు పెద్ద ఎత్తున నిర్మించిన ఆలయ రాజగోపురం కు సంబంధించి ఆదాయ ఖర్చుల వివరాలను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.ఆలయ కమిటీ వారు, దాతలు , భక్తులు మొత్తం ( 686 ) మంది నుంచి 50 ,54 ,875 /- లక్షల రూపాయలు విరాళాల రూపంలో వచ్చాయని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఖర్చులు కూడా అదే స్థాయి జరిగినట్లు తెలిపారు.సంతాన నవగ్రహ విగ్రహాలు మరియు ప్రతిష్ట, రాజగోపురం శిఖర ప్రతిష్ట కు సంబంధించిన ఖర్చులు భరించిన దాతలు వేరుగా ఉన్నారు.రాజగోపురం నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, శ్రీ అన్నపూర్ణాదేవి శ్రీ కాశీ విశ్వనాథుని మరో ప్రవేశద్వారం ఈశాన్యం వైపున , గోశాల మొదలుకొని షాపులపై డిజైన్ వర్క్ పూర్తి చేయడానికి స్థపతి ( శిల్పి ) కి మొత్తం 21,50 ,000 /- లక్షల రూపాయల తో ఒప్పందం జరిగిందని. ఇందులో 17,40 ,000 /- లక్షల రూపాయలను చెల్లించినట్లు ఆలయ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు ఆలయానికి సంబంధించిన నివేదికను కమిటీ ముందు ప్రవేశపెట్టారు. ఇంకా 4,10,000 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం కోసం కళ్యాణమండపం నిర్మించాలని , అలాగే ఆలయ ప్రధాన మండపంలో ఉన్న 18 స్తంభాలకు అష్టాదశ శక్తి పీఠాల లోని అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి పిల్లర్స్ డిజైనింగ్ వర్క్ చేయించేందుకు మరో ప్రాజెక్టును ప్రారంభిస్తే దాతలు ముందుకు వస్తారని. పూర్తి నివేదికను త్వరలోనే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వెల్లడిస్తామని చేసిన ప్రతిపాదనను కమిటీ వారంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.సభ్యుల కోరిక మేరకు జనరల్ బాడీ ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ జనరల్ బాడీ లో ఎవరు ఉన్నారు .అనే సమాచారం ఆలయ కమిటీ వద్ద లేదు. అందువల్ల కొత్తగా జనరల్ బాడీ లో సభ్యులు చేరేందుకు 365 /- రూపాయలు చెల్లించి మెంబర్షిప్ తీసుకోవాలని.... అదేవిధంగా ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీ వారంతా కూడా 500 /- రూపాయలు చెల్లించి (ఒక సంవత్సరానికి ) మెంబర్షిప్ తీసుకోవాలని ఈ ప్రక్రియ 10 రోజుల్లో అనగా ( 18-06-2025 ) పూర్తి కావాలని ఆలయ కమిటీ సూచించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు



# ఆంధ్ర ప్రాంత కులాలుగా గుర్తించబడి తెలంగాణ బీసీ లిస్ట్ నుండి తొలగించబడిన 26 కులాలను తిరిగి చేర్చుకోవాలి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** ఆంధ్రప్రాంత కులాలుగా గుర్తించబడి తెలంగాణ బీసీ లిస్ట్ నుండి తొలగించబడిన 26 కులాలను తిరిగి చేర్చుకోవాలని వచ్చిన విజ్ఞప్తులపై తెలంగాణ బీసీ కమిషన్ , నేడు, ఎల్లుండి (9, 10 , 11 జూన్) ఉదయం 11 గం?ల నుండి సాయంత్రం 5 గం?ల వరకు బహిరంగ విచారణ చేపడుతుంది. హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్9:ఈ బహిరంగ విచారణ ఖైరతాబాద్‌లోని జలమండలి ఆఫీస్ వెనుక భవనం, నాలుగవ అంతస్థులోని బీసీ కమిషన్ ఆఫీసులో ఛైర్మన్ సభ్యుల సమక్షంలో జరుగుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని బీసీలు సభ్యులు చేసుకోవాలని ఆయన కోరారు

# నాయకులు వేణుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

## బీజేపీ పార్టీ బలోపేతానికి అందరిని కలుపుకొని పని చేయాలని సూచన



**కూకట్‌పల్లి, జూన్ 9 (నవభూమి ప్రతినిధి) :** బీజేపీ వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కే. వేణు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేణు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన వేణును అభినందించిన ఆయన, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషించాలన్నారు. వివేకానంద నగర్ డివిజన్‌ను బీజేపీ బలమైన కోటగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వేణు మాట్లాడుతూ.. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో పరిస్థితులపై బీజేపీ నేత కాంతారావు సమీక్ష

**కూకట్‌పల్లి, జూన్ 9 (నవభూమి ప్రతినిధి) :** నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు సోమవారం సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న బోధనాపద్ధతులు, అడ్మిషన్ ప్రక్రియలపై సంబంధిత ప్రధానోపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ...విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ విద్యాసంస్థల వైపు విద్యార్థులే వెళ్ళేలా సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఏఐ ఆధారిత డిజిటల్ బోధనను అమలు చేయడంతోపాటు, మరుగుదొడ్లు, ఆటస్థలాలు, గ్రంథాలయ వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ గౌడ్, భగవంత్ రెడ్డి, గోపి, సూరిబాబు, వెంకటరమణ, జగదీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలోనే అభివృద్ధి పనులు

- ◆ రైల్వే లైన్ల రైల్వే స్టేషన్లో ఆధునీకరణకు ప్రణాళికలు
- ◆ నిధులు లేవని చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ◆ స్పష్టం చేసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**కంటోన్మెంట్ – అల్వాల్, నవభూమి ప్రతినిధి జూన్ 9:** గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా రైల్వే లైన్ల ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం వంద శాతం నిధులను విడుదల చేస్తుందని , భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చెప్పారు . అల్వాల్ సర్కిల్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన చేపట్టబోతున్న పనులను వివరించారు. రైల్వే లైన్లు , స్టేషన్లు ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అనేక చోట్ల రైల్వే స్టేషన్లను ఆధునికరించడంతోపాటు కొత్త లైన్లు వేయటం , కొత్త స్టేషన్ లో ఏర్పాటు చేయడం చేపడుతున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగానూ సహకరించకపోయిన ఆధునికరణ విషయంలో నిధులను పూర్తిగా వంద శాతం కేంద్ర ప్రభుత్వమే భరించి పనులు చేపడుతున్న అని చెప్పారు. మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో వెంకటాపురం, మచ్చ బొల్లారంలోని జనప్రియ హౌసింగ్ కాలనీ వద్ద , బొల్లారం రైల్వే స్టేషన్ వద్ద , తుర్కపల్లి, మేడ్చల్ , గౌడవెల్లి , గుండ్ల పోచంపల్లి లో రైల్వే స్టేషన్ లు ఆధునీకరించడంతోపాటు రైళ్ల స్పీడు పెరిగిందని , దానికి అనుసంధానంగా సౌకర్యాలు పెంచవలసిన బాధ్యత ఉందని, డబుల్ లైన్ లు మరియు ఆర్యూబిలను నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అందులో కొన్ని మంజూరు కూడా అయినాయని వాటికి సంబంధించిన పనులు త్వరలోనే చేపడతామని వివరించారు . మరోవైపు మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పరిధిలో వాజ్ పాయ్ నగర్ , నేరేడ్మెట్ , గౌతమ్ నగర్ , ఆర్ యు బీ ల పనులు గతంలో మంజూరైన పనులు చేపట్టలేదని వాటిని తిరిగి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రణాళిక బద్ధంగా లేకుండానే పనులు చేపట్టడం వల్ల ఇటీవల ఫతేనగర్ రైల్వే బ్రిడ్జి కూలిపోయి ప్రమాదం జరిగిన సంఘటన అందరికీ తెలుసునని ఈటెల రాజేందర్ వివరించారు . అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్, ఘట్కేసర్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్ అని కూడా ఆధునికరిస్తామని చెప్పారు . బిజెపికి చెందిన నలుగురు పార్లమెంట్ సభ్యులు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , తాను ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావులు రైల్వే లైన్ లో ఏర్పాటు కోసం వేలకోట్ల రూపాయలను మంజూరు చేయించిందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తు చేశారు . ఇవే అంశాల పైన తాను పార్లమెంటులో మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో మాట్లాడి అధికారులు ప్రజల దృష్టికి సమస్య తీసుకు వచ్చానని చెప్పారు . హైదరాబాద్ నగరానికి కనెక్టివిటీగా రైల్వే లైన్ అభివృద్ధి చేయడం కోసం రైల్వే అధికారులతో అనేక దఫాలుగా సమావేశం ఏర్పాటు చేసి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రధానంగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయం , మెట్టుగూడ , లాలాగూడ రైల్వే వర్క్ షాప్ లు , రైల్వే కళాశాల ఇతర రైల్వే కి సంబంధించిన అనేక కార్యాలయాలు ఉన్నాయని చెప్పారు. తాము చేపడుతున్న పనుల్లో అల్వాల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ తుర్కపల్లి లో చేపట్టబోయే పనులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు నిధులు మంజూరు చేసిందని మిగతా ఎక్కడ కూడా నిధులు విడుదల చేయడం లేదని స్పష్టం చేశారు. ఇదే అంశాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని సంప్రదించి ప్రజల రవాణా మెరుగు కోసం రైల్వే శాఖ ఆధ్వర్యంలోనే పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తే దాన్ని స్వీకరించిన ఆయన తాము చేపట్టబోయే అన్ని పనులకు పూర్తి శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని ఈటల రాజేందర్ వివరించారు . హైదరాబాదు శివారు ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా రవాణా సౌకర్యం మెరుగుపరచవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని ఒకవైపు రోడ్డు మార్గాలను కేంద్ర మంత్రి నితిన్ గట్కరి నిధులు మంజూరు చేస్తున్నారని మరోవైపు రైల్వే శాఖ కూడా దానికి అనుబంధంగా పనులు చేపడుతుందని చెప్పారు . వరంగల్ హైదరాబాద్ హైవే లో ఎన్టిపిసి చౌరస్తా వద్ద , ఘట్కేసర్ , మైసమ్మ గుట్ట, ఔషపూర్ ప్రాంతాల రైల్వే లైన్ రోడ్లను కూడా కేంద్ర ప్రభుత్వ నిధుల తోటే అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.హైదరాబాద్ నగరం చుట్టూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈసీఐఎల్ , హెచ్ ఏ ఎల్ , ఐడియల్ , ఐడిపిఎల్ లాంటి సంస్థలు ఎన్నో ఉన్నాయని వివరించారు. 1970 – 80 దశగంలో ఫార్మాసిటీ రంగంలో ఐడిపిఎల్ ఎంతో గొప్పగా నడిచిందని రకరకాల కారణాల చేత అది మూల పడిందని ఆందోళన వ్యక్తం చేశారు . సుమారు 800 ఎకరాల విస్తీర్ణాన్ని కలిగిన ఐడిపిఎల్ సంస్థను తిరిగి పునరుద్ధరించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రి పేదలకు అందుబాటులో జనరిక్ మందులను తయారు చేసే కేంద్రంగా ఐడిపిఎల్ ప్రాంతాన్ని వాడుకోవాలని ఇక్కడి నుండి దక్షిణ భారతదేశానికి మందులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో రామగుండం లోని ఎరువుల కర్మారగారం మూసివేస్తే 30 సంవత్సరాల తర్వాత దానిని కేంద్ర ప్రభుత్వం తిరిగి పునరుద్యోగించిన సంఘటన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా నగరంలో కుదించకపోయిన నాలాలన్నింటినీ కూడా ఆధునికరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని విమానగర్ కాలనీ పైగా కాలనీ నాలాపైన అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయడానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు.బిజెపి పార్టీ ఏం చేస్తుందని ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నారని ప్రశ్నించే వారికి సమాధానంగానే అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు, సిమెంట్ రోడ్లు , పాఠశాల భవనాలు,వీధి దీపాల ఏర్పాట్లు , స్వర్గధామాల ఏర్పాట్లు, మొక్కల పెంపకం, కు సంబంధించిన అన్ని నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వేనని ఎంపీ ఈటెల రాజేందర్ చెప్పారు . సికింద్రాబాద్ ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జేబీఎస్ శామీర్పేట , పారడైజ్ కొంపల్లి రహదారుల విస్తరణలో ఇంకా పూర్తి డిపిఆర్ సిద్ధం కాలేదని స్పష్టం చేశారు. కానీ పారడైజ్ నుండి మేడ్చల్ వరకు చేపట్టే పనుల్లో భాగంగా సగభాగం పనులు పూర్తయినాయని పారడైజ్ నుండి బోయిన్పల్లి వరకు పనులు జరగవలసిందని చెప్పారు . బిజెపి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే చేపడుతున్న పనులకు ఒకటి రెండు సంవత్సరాలు మంచి ఫలితాలు వస్తాయని ఈటల రాజేందర్ చెప్పారు . విలేకరుల సమావేశంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేంద్ర తోపాటు సీనియర్ నాయకులు మల్లారెడ్డి , వి కే మహేష్ , ఉపేందర్ రెడ్డి , మహిపాల్ రెడ్డి, చింతల మాణిక్య రెడ్డి, గోపు రమణారెడ్డి , దండుగుల వెంకటేష్ , మల్లికార్జున్ గౌడ్ , వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్ , అజయ్ రెడ్డి, మోయి సుజాత , కరుణశ్రీ , పద్మిని, సుజాతలతో పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## కులాల జాబితా నుండి తొలగించబడిన 26 కులాలను తిరిగి చేర్చుకోవాలని బహిరంగ విచారణ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించబడిన 26 కులాలను తిరిగి చేర్చుకోవాలని వచ్చిన విజ్ఞప్తులపై తెలంగాణ బీసీ కమిషన్‌లో ఈరోజు ఉదయం 11:00 గం?ల నుండి సాయంత్రం 5:00 గం?ల వరకు బహిరంగ విచారణ నిర్వహించడం జరిగింది. బీసీ కమిషన్ ఛైర్మన్ శ్రీ జి. నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, శ్రీ తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు, మెంబర్ సెక్రెటరీ శ్రీమతి బాల మాయా దేవి %ఔూూ% , డిప్యూటి డైరెక్టర్ శ్రీ యు. శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ శ్రీ జి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. నేటి బహిరంగ విచారణకు 13 ప్రతినిధుల బృందాలను కమిషన్ విచారించడం జరిగింది.కళింగ, తూర్పుకాపు కుల సంఘాల వారు కమిషన్ ముందు హాజరై తమ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.తెలంగాణ బీసీ%-%ఏ కులాల పరిరక్షణ సమితి, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం, కొందరు తెలంగాణ మేధావులు తొలగించబడిన 26 కులాలను తిరిగి చేర్చుకోవద్దని కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ బహిరంగ విచారణ కమిషన్ ఆఫీసులో ఈ నెల 10, 11 తేదీలలో కూడా జరుగుతుంది.

## ఆలయాల ఓపెనింగ్ కార్యక్రమం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన కెఫెటేరియా, ఆలయాల ఓపెనింగ్:రేపు అనగా 10 జూన్ 2025 ఉదయం గం. 11.00 లకు హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో లో గిరిజన కెఫెటేరియా, ఆలయాల ఓపెనింగ్ కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. డి. అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని ట్రైబల్ క్యాఫెటేరియా గిరిజన దేవాలయాలను లాంఛనంగా ఓపెనింగ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన వంటలు వండి వడ్డించారు పాల్గొంటారు.

## కారులో వెంబడించి తుపాకీతో బెదిరించి

**బంజారాహిల్స్-నవభూమి:** తనను కొంతమంది యువకులు కారులో వెంబడించడంతో పాటు తుపాకీతో న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పాతబస్తీలోని చందూలాల్ బేలాలో నివాసం ఉంటున్న శైలేష్ సక్సేనా అనే న్యాయవాది ఆదివారం రాత్రి పది గంటల ప్రాంతంలో కుటుంబసభ్యులతో కలిసి కారులో బంజారాహిల్స్ రోడ్ నంబర్ . 12 మీదుగా ఫిలింనగర్ వైపునకు వెళ్తున్నారు. తమతో పాటు ఉన్న గన్‌మెన్‌ను వెంగళరావు బస్‌స్టాప్ సమీపంలో దింపేశారు. కొంతదూరం వెళ్లేలోగా నలుపు రంగు జాగ్వార్ కారులో వచ్చిన నలుగురు యువకులు అతడి కారును వెంబడించడం ప్రారంభించారు. గట్టిగా హార న్లు కొడుతూ కారును ఓవర్‌టేక్ చేసేందుకు యత్నించారు.

జూనారెడ్డి నివాసం సమీపంలోకి రాగానే కారును ఓవర్ టేక్ చేస్తూ 'నీ సంగతి చూస్తాం.. ఈరోజు నీ పని అయిపోయింది'.. అంటూ హెచ్చరించారు. దీంతో ఆందోళనకు గురైన శైలేష్ సక్సేనా వేగంగా కారును ముందుకు తీసుకువెళ్లారు. ఫిలింనగర్‌లోని ఫిలిం చాంబర్ వద్ద కారును ఢీకొట్టిన ఆగంతకులు కారును పక్కకు తీసుకువచ్చి ఎయిర్ రైఫిల్‌తో శైలేష్ సక్సేనాను బెదిరించారు.

## సూర్యాపేట బస్టాండ్‌లో

# ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టీసీని ఆధునికరిస్తున్నాం ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టీసీ బతికి బట్టకట్టింది.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టీసీ సంస్థ ఇబ్బంది పడేది సామాన్యుడి అవసరాలు తీర్చే ఆర్టీసీని నడపగలమా? వదిలించుకుందామా అన్న ఆలోచనలు గత పాలకులు చేశారు ప్రజల ఆస్తులను, వారసత్వంగా వస్తున్న ఆర్టిసి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను మారిన పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన సూర్యాపేట బస్ డిపోలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి 45 ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన అనంతరం స్థానిక సభను ఉద్దేశించి ప్రసంగించారు.సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉన్నది దీనిని నడపగలమా? వదిలించుకుందామా అన్న ఆలోచనను గత పాలకులు చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రజా ప్రభుత్వం కాబట్టి ఆర్టీసీ బతికింది, ఆర్టీసీ మంత్రి అనేక ప్రణాళికలతో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నారు, ప్రోగ్రెసివ్ ఆలోచనతో మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రివర్గంలో చర్చించి ఆర్టీసీని నిలబెట్టడానికి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆలోచనలను అందిపుచ్చుకొని ఆర్టీసీ ముందుకు పోతుంది అన్నారు సూర్యాపేట %తీషి% డిపోకు 79 బ్యాటరీ బస్సులు మంజూరు కాగా ఈ ఒక్కరోజు 45 బ్యాటరీ బస్సులు ప్రారంభించుకోవడం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.హైదరాబాద్ మహా నగరాన్ని కాలుష్యం బారి నుంచి కాపాడేందుకు ఓ ఆర్ ఆర్ లోపల 2800 బ్యాటరీ బస్సులు మంత్రి పొన్నం ప్రవేశపెట్టారని వివరించారు.రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించామన్నారు.

పథకం ప్రారంభం నాటి నుంచి ఈరోజు వరకు 182 కోట్ల జీరో టికెట్లు ఆర్టీసీ మంజూరు చేసింది, ఆడబిడ్డల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి 6088 కోట్ల రూపాయలు ప్రజా ప్రభుత్వం చెల్లించింది అన్నారు. ఆర్టీసీ ఏమైపోతుందో అనుకున్న దశలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా లాభాల బాట పట్టింది అని తెలిపారు.

మహాలక్ష్మి పథకం మూలంగా ఆర్టీసీ బస్సులు పూర్తిస్థాయి కెపాసిటీతో తిరుగుతున్నాయి, ఉచిత టికెట్ల ఆర్థిక భారాన్ని ప్రభుత్వం భరించకపోతే ఆర్టీసీ పరిస్థితి ఆందోళనకరంగా ఉండేది అన్నారు.

## శానిటేషన్‌పై దృష్టి పెట్టి స్టేషన్ డైవ్ నిర్వహించాలి

**కుత్బుల్లాపూర్ - జూన్ 9:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ అపరిశుభ్రంగా ఉండడంతోమున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో పారిశుధ్య పనులు సరిగా చేయకపోవడంతో ఎక్కడకక్కడ చెత్త చెదారం ఎక్కువగా ఉండటం సరైన సూపర్వైజర్ లేక కాలనీఅపరిశు భ్రంగాతయారవుతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కాలనీవాసులు మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహన్ దృష్టికి తీసుకువెళ్లిఈసమస్యపరిష్కరించాలని వచ్చేది వర్షాకాలం ఇప్పుడే సరిగా లేకపోతే అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి శానిటేషన్ మీద పూర్తిగా దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు ఉప కమిషనర్ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఎక్కడ ముందు ముందు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చేయాలని అధికారులను కోరారు. దోమల మందు ఫాగింగ్ స్ప్రే మందు సరిగా కొట్టడం లేదని దీనిపై కూడా చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు ఆరోగ్యంగా ఉండేటట్టు దోమలు ఎక్కువ కాకుండా చూడాలని ఉప కమిషనర్ నరసింహ ని కోరగా వెంటనే ఎంతమాలజీ అధికారులను వారుఆదేశించడంజరిగింది.జిహెచ్ఎంసి పార్కులో గతంలో బోర్ వేసేటప్పుడు వాకింగ్ ట్రాక్ తవ్వి మళ్లీ నిర్మించకుండా గుంతల గుంతలుగా ఉండటం వలన వాకింగ్ చేసే వారికి ఇబ్బందికరంగా మారింది . ఈ సమస్య కూడా పరిగణలో తీసుకుని వెంటనే ఆ ట్రాక్కు రిపేర్ చేయాలని కోరడం జరిగింది. అలాగే పార్క్ సెక్యూరిటీ రూమ్ పెచ్చులు ఊడిపోవడం వలన వచ్చేది వర్షాకాలం కాబట్టి ఆ రూమ్ కూలిపోయే అవకాశం ఉంది కావున దాన్ని కూడా కొత్త రూమ్ నిర్మించాలని ఉపక కమిషనర్ గారిని కోరడం జరిగింది. అట్టి పార్కులో ఎంట్రెన్స్ బోర్డు కూడా ఊడిపోవడంతో నూతన బోర్డు నిర్మించాలని ఉప కమిషనర్ గారిని కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడ ఉన్న ఈఈ గణేష్ గారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోగుబ్బలలక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి, పివి భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్రగుప్త, కూరపాటి ప్రభాకర్ రావు గారు తదితరులు పాల్గొన్నారు.



## మా సర్కిల్‌లో పనులను పర్యవేక్షించండి

### జోనల్ కమిషనర్‌కు సిపిఐ వినతిపత్రం




**కుత్బుల్లాపూర్–జూన్9: (నవభూమిప్రతినిధి)**కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ లో సిపిఐ గా ఒకే సమస్యలు పై ఇప్పటికి 3సార్లువినతిపత్రం,ఒకసారి ధర్నా చేసినప్పటికి నేటికీ సమస్య పరిష్కారం అవట్లేదని మీరైన స్పందించాలని నేడు ప్రజావానిలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ గారికి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సర్కిల్ పరిధిలో బహుళ అంతస్తులు పై చర్యలు శూన్యమని అవి అధికారులకు కాసులు కురిపిస్తున్నాయని ప్రజలు అనుకుంటున్నారని పిర్యాదులు ఇస్తే కనీసం స్పందన లేదని,రోడ్డు వెడల్పు చేసి వాహనాలు పార్కింగా కోసం ఉపయోగపడుతుందని, సీసీ రోడ్డు పై సీసీ రోడ్డు వేస్తున్నారని అధికారులు ఆశస్త్రీయంగా కేవలం ప్రజల డబ్బులను దుబారా చేస్తున్నారని సిపిఐ గా ఇచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు కృష్ణ,శ్రీనివాస్,మనోహర చారీ,ప్రజానాట్యమండలి బాబు,ప్రభాకర్, యాదయ్యలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ స్వామి దేవస్థానంలో దశమ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ – జూన్ 9: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, ఉషోదయ కాలనీలో శ్రీ శ్రీదేవి భూదేసమే ఆభయాంజనేయ సహిత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి పాల్గోనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విచారణ తర్వాత మీడియాతో హరీశ్

**ఉప్పల్ –నవభూమి:** కాళేశ్వరం కమీషన్ విచారణ అనంతరం బిఆర్కే భవన్ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావుతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ఇతర బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నేతలు, ఉన్నారు,



### స్నేహాపురి కాలనీ అధ్యక్షులుగా

# గంగిడి రాంరెడ్డి ఎన్నిక

- కాలనీ ఎన్నికల్లో 21 ఓట్ల మెజారిటీతో గెలుపు
- స్నేహపురి కాలనీ అభివృద్ధికి నిరంతర కృషి





**ఇబ్రహీంపట్నం, జూన్ 8 (నవభూమి ప్రతినిధి) :** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ లోని స్నేహాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో గంగిడి రాంరెడ్డి తమ సమీప ప్రత్యర్థి కట్టా అచ్చుతా రెడ్డిపై గెలుపొందాడు. మొత్తం సుమారు కాలనీలో 125 ఓట్లు ఉండగా అందులో గంగిడి రాంరెడ్డికి 73, కట్టా అచ్చుతా రెడ్డికి 52 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజారిటీతో గంగిడి రాంరెడ్డి విజయం సాధించాడు. ఈ సందర్భంగా గంగిడి రాంరెడ్డి విజయం సాధించడం పట్ల కాలనీ వాసులు ఆదివారం కాలనీలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. గౌరవ సలహదారులు వడ్ల భాస్కరాచారి అధ్యక్షతన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. స్నేహాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగెల్ల సతీష్ రాజు, గౌరవ సలహాదారులుగా వడ్ల భాస్కరాచారి, చీఫ్ కోఆర్డినేటర్ గా ఆలేటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎడ్ల గౌరిశంకర్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య, కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసచారి, యాదగిరి, వి.మురళీ మోహన్, కోశాధికారిగా ఎన్.శ్రావణ్ కుమార్, సహకోశాధికారిగా సీహెచ్ మహిపాల్ రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శులుగా ఎస్.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, ఐలయ్య, ఎం.శాంతకుమారి, కార్యానిర్వాహక సభ్యులుగా ఎం.చంద్రశేఖర్ రెడ్డి, పి.సురేంద్ర, ఎం.రామకృష్ణా రెడ్డి, యు.శ్రీనివాస్, బి.మురళీ మోహన్, జి.శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ భాషా, పి.కల్పన శ్రీనివాస్ రెడ్డి, డి.అన్నపూర్ణ అంబయ్య, కె.సుచరిత గోవర్ధన్ రెడ్డి, తదితరులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా 3వ సారి ఎన్నికైన ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి మాట్లాడుతూ... గత 3 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేశానని, ఎన్నో రకాల సేవలను కాలనీకి అందించానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో స్నేహపురి కాలనీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఇతర కాలనీలకు స్నేహపురి కాలనీ ఆదర్శం అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి సహకారంతో కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. త్వరలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాలనీలో ఓపెన్ జిమ్ము, చిల్డ్రన్ పార్క్, ఐ లైట్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం దృష్టి పెడతామన్నారు. కాలనీ అభివృద్ధికి కాలనీ వాసులంతా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు రాబట్టి, కాలనీని మరింతగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. కాలనీనీ మరింతగా విస్తరించేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. మరోసారి నమ్మకముంచి ఓట్లు వేసి 3వ సారి గెలిపించిన కాలనీ వాసులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులను కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు పదో తరగతి ప్రతిభావంతులకు

# నగదు పురస్కారాల పంపిణీ

**పటాన్‌చెరు – నవభూమి ప్రతినిధి** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక స్థైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు.. పరీక్ష సామాగ్రి సైతం అందించడం జరుగుతోందని తెలిపారు. అదే విధంగా.. ఫలితాల్లో అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను సైతం ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.. విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు పాండురంగం రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# వేగంగా సాగుతున్న పోచమ్మ ఆలయ నిర్మాణం

## ఆలయ గర్భగుడి ద్వారానికి పూజలు చేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ శాంతినగర్‌లోని శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పనులు తుది దశకు చేరుకున్నాయి.ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం ఆలయ గర్భగుడి ద్వారానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో కన్నయ్య పంతులు,లింగంపల్లి రామకృష్ణ,బకారం లక్ష్మణ్,బోనగిరి దాస్,ఎల్ల కృష్ణ,కోడికల్ల రఘు,ముక్కతిక్క ప్రకాష్,ఎల్ల చెందర్,సల్ల ప్రభాకర్, తుమ్మల దేవి రెడ్డి, గొట్కెకొండ రమేష్,అల్వాలా భాస్కర్,అలుగుల అనీల్, జనగామ రామకృష్ణ,నోముల సురేష్,విజయ్ కుమార్ గుప్తా,కుశంగల సతీష్,ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,జీత్తు రెడ్డి, రూతమ్మ,సుశీల, ఇందిరా,నాని చిన్ని,అనిత,విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమిషన్ హాజరయ్యేందుకు బయలుదేరిన మాజీ మంత్రి



**ఉప్పల్ -నవభూమి:** కాళేశ్వరం కమిషన్ ముందు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుండి బీఆర్‌కే భవన్‌కు బయలుదేరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు,సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,తెలంగాణ భవన్‌కు భారీగా చేరుకున్న బీఆర్ఎస్, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు,

# సిసి రోడ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**కుత్బుల్లాపూర్-జూన్9: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులుతీవ్రఇబ్బందిఅవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి.జిహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో శాన్విక్

# క్యాటరింగ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** పటాన్ చేరు పట్టణంలో టంగుటూరి అంజయ్య స్మారక ప్రాంతీయ ఆసుపత్రి లో శాన్విక్ క్యాటరింగ్ ఫుడ్ ఓనర్స్ గోపి,రంజిత్ చారి ఆధ్వర్యంలో 300 మందికి అన్నదాన కార్యక్రమని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీరంగూడ వందనపురి కాలనీలో మేము శాన్విక్ కేటరింగ్ ఫుడ్ సెక్షన్ ప్రారంభించి 3 సంవత్సరాలు అవుతుంది ప్రతి శుభ కార్యక్రమాలకు మంచి రుచితో వెజ్అండ్ నాన్ వెజ్ ఫుడ్ ని అందిస్తాము, గత రెండు సంవత్సరాల నుండి మా క్యాటరింగ్ బృందంతో కలిసి పటాన్ చేరు ప్రభుత్వ ఆసుపత్రి లో 300 మందికి , నీలోఫర్ ఆసుపత్రిలో సుమారు 1000 మందికి, గాంధీ ఆసుపత్రిలో 1000 మందికి అనాథ ఆశ్రయములలో, ప్రభుత్వ స్కూళ్లలో మా తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటాము ఇలా చేయడం వల్ల మాకు సంతోషంగా ఉంటుంది భగవంతుడు మా శాన్విక్ క్యాటరింగ్ ఫుడ్ సంస్థను వ్యాపారంలో అభివృద్ధి చేయాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. మీకు ఎలాంటి శుభ కార్యక్రమాలకు భోజనం కావాలన్న మమ్మల్ని సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8341016112,7842419806 మేము మీ అందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఎం ఓ ప్రవీణ, డాక్టర్ వసుంధర,డాక్టర్ ప్రేమ్ కిషోర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చంద్రశేఖర్, సూపర్వైజర్ ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి ఇచ్చిన పార్టీకి,

# రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నీలం

- బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- రాజకీయంగా ఎదిగినప్పుడే బీసీలకు గుర్తింపు
- బీసీ కుల గణన ఫలాలను వినియోగించుకుందాం
- నీలం మధు ముదిరాజ్







**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులు 15 లక్షలు వెచ్చించి నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణన ను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లానని త్వరలో ఆ సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వీర్నల సత్యనారాయణ,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ,మాజీ ఎంపీటీసీ మహేష్,నీరుడి కృష్ణ, నర్సింలు,అశోక్,అన్వర్ పటేల్,మహేష్, శ్రీనివాస్, జాకీ, మల్లేష్, నర్సింలు, కాంగ్రెస్ శ్రేణులు,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు అందరూ తరలి రావాలి

**హైదరాబాద్** లాల్ బహదూర్ స్టేడియంలో జూన్ 20వ తారీకు నిర్వహించేటువంటి 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేటువంటి ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు క్రీడాకారులు సినీ ఇండస్ట్రీ వారు ముఖ్య అతిథులుగా వచ్చి పాల్గొనడం జరుగుతున్నది. భారతదేశానికి ఆయు పట్టు అయినటువంటి యోగ విద్య ప్రతి మనిషిని ఒక డాక్టర్ గా తనకు తాను తీర్చిదిద్దుకునే చక్కటి అవకాశం కలిగినటువంటిది ఈ యోగా అన్నారు ఒక మనిషి యోగ నేర్చుకొని నిరంతరం సాధన చేస్తూ ఉంటే ఒక డాక్టర్ ఆరోగ్యాన్ని కాపాడినట్లుగా తన ఆరోగ్యాన్ని తానే కాపాడుకుంటాడని ఇందులో వయసు ప్రమేయం లేకుండా విద్యార్థుల దగ్గర నచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ నేర్చుకొని సాధన చేయడం అవసరం అన్నారు. కవాడిగూడ సి జి ఓ టవర్స్ లో నిర్వహించినటువంటి కార్యక్రమంలో శ్రీ ఇస్మాయిల్ గురూజీ పాల్గొన్నారు గత 20 సంవత్సరాలుగా మీ అదిస్తున్న యోగ విద్యకు ఇటువంటి ఉన్నతమైన కార్యక్రమాలు చేపట్టడం వలన మాకెంతో ప్రోత్సాహం లభిస్తుందని గురూజీ తెలియజేశారు 20వ తారీకు ఉదయం ఐదు గంటలకు కూడా కాంప్లెక్స్ లో లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ దగ్గర నుండి బస్సు బయలు దేయడం జరుగుతున్నది సాధకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## 19 లక్షల 85 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన 19 లక్షల 85 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, ప్రమోద్ గౌడ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతా : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- జూన్ 9బీ(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ప్రజలకు సేవ చేస్తూ.. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.నియోజకవర్గం ప్రజలు ప్రజా ప్రభుత్వ ఫలాలను సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు..

# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**మేడ్చల్ జూన్9 (నవభూమి)** మేడ్చల్ - జూన్ 9:(నవభూమి ప్రతినిధి)పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 11 కెవి రెడ్డి నగర్ ఫీడర్, 11 కెవి గోద్రెజ్ ఫీడర్, 33/11 కె.వి కండ్లకోయ ఎస్ఎస్ నుండి 11 కెవి కండ్లకోయ ఫీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏ ఈ విజయకుమార్ తెలిపారు. దీనివల్ల ఉదయం 11 గంటల నుండి 5 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం కలిగే ప్రాంతాలు గుండ్ల పోచంపల్లి పరిధిలోని గోద్రెజ్ ఇండస్ట్రీస్, కె.వి రెడ్డి నగర్, మై పి విలాస్, అంతం విలాస్, కండ్లకోయ, కండ్లకోయ గ్రామము, రైల్వే ట్రాక్ రోడ్డు, సుతారిగూడ లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఏఈ కే విజయ్ కుమార్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటాం

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ -జూన్ 9:(నవభూమి ప్రతినిధి)** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు దరఖాస్తులు స్వీకరించారు. దాదాపు 70 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు



సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌పై కమిషనర్‌కు ఫిర్యాదు

- చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చికెన్ నూడుల్స్‌తిని ఆస్పత్రి పాలైన యువతి
- బాధితురాలు భర్త ఆనంద్,కమిషనర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్ -జూన్9:( నవభూమి ప్రతినిధి)**మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కే ఎల్ ఆర్ వెంచర్‌లో ఉన్న చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి అంటూ రమణ అనే ఆర్టీసీ ఉద్యోగి మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ తో ఫిర్యాదు చేశారు. ఈనెల 5 న చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నుండి చికెన్ నూడుల్స్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లినట్టు కమిషనర్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చికెన్ నూడుల్స్ తిన్న తన భార్య జయంతికి గంటలోపే ఒంటిపై దద్దులు, స్టమక్ పెయిన్, రావడంతో వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్య పరీక్షలు చేసిన అనంతరం లీల అనే పెద్ద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత నాలుగు రోజుల నుండి ఆసుపత్రిలో ఉండి తన భార్య చికిత్స పొందుతుందని, ఇంకా కోలుకోలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చాయ్ అమృత్ వంటి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై కఠిన చర్యలుతీసుకోవాలని కోరారు.ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై నిఘా పెట్టండి : స్థానికుల డిమాండ్ మేడ్చల్ మున్సిపల్ పరిధిలో గల్లీకి ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఉందని, వాటిపై ప్రత్యేక నిఘా పెట్టాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. రుచికోసం టెస్టింగ్ సాల్ట్ ను




వాడుతున్నారని, ఆకర్షణ కోసం రసాయనిక రంగులను వినియోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి మిగిలిపోయిన పదార్థాలు మరుసటి రోజు అమ్ముతున్నారని స్థానికులు ఆరోపించారు. కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో కనీస నిబంధనలు.. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని విమర్శలు ఉన్నాయి. రాబోయేది వర్షాకాలం అని శుభ్రత లేని పదార్థాలు తినడం వల్ల రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని, ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# గ్రామీణ టెక్నికల్ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది

- రాష్ట్ర పరిశ్రమలు, సాంకేతిక విద్యా శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ఇంజినీరింగ్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేసిన ఎనివా సంస్థ
- విద్యారంగానికి ప్రైవేట్ సంస్థలు ఇలాంటి మద్దతు ఇవ్వడం అభినందనీయం

**కూకట్‌పల్లి, జూన్ 9, (నవభూమి ప్రతినిధి) :** గ్రామీణ ప్రాంతాల్లో టెక్నికల్ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, సాంకేతిక విద్య శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో సోమవారం జరిగిన మెరిట్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జేఎన్టీయూ హెచ్ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి, ఎనివా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మహమ్మద్ హాబిబుల్లా, మార్కెటింగ్ అడిషనల్ మేనేజర్ సుధీర్ కమ్ముదేని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయి. మంథనిలో టీసీఎస్ ఐఓఎన్‌తో కలిసి అమలు చేసిన శిక్షణ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోంది. దీన్ని మోడల్‌గా తీసుకొని ఇతర కళాశాలల్లోను అమలు చేస్తున్నామని తెలిపారు.అనంతరం ఉపకులపతి డా. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగానికి ప్రైవేట్ సంస్థలు ఇలాంటి మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రొఫెసర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ప్రోత్సాహంతో విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెరుగుతుందని చెప్పారు. డైరెక్టర్ హాబిబుల్లా మాట్లాడుతూ, భారత విద్యార్థుల భవిష్యత్‌ను బలోపేతం చేయాలన్న సంకల్పంతో స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నమని, ఇది మా సామాజిక బాధ్యతలో భాగమని స్పష్టం చేశారు.ఎనివా సంస్థ 43 మందికి రూ.15వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లు....హైదరాబాద్‌కు చెందిన ఎనివా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, టెక్నికల్ విద్యలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చింది. జేఎన్టీయూ హైదరాబాద్, జగిత్యాల, మంథని, పాలేరు, రాజన్న సిరిసిల్ల ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 43 మంది విద్యార్థులకు రూ.15,000 చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కులు అందజేశారు. వీరంతా జిపిఏ 8 పైగా సాధించినవారు. విభాగాల వారీగా జేఎన్టీయూ హైదరాబాద్: 14 మంది, పాలేరు: 10 మంది, మంథని: 9 మంది, రాజన్న సిరిసిల్ల: 8 మంది, జగిత్యాల: 2 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# హయత్ నగర్‌లో ట్రంక్ లైన్ పనులు వెంటనే ప్రారంభించాలి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 9 జూన్** హయత్ నగర్ జలమండలి జి ఏమ్ శ్రీనివాస్ రెడ్డి తో జరిగిన ప్రజావాణి సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి డివిజన్లో మధ్యలో ఆగిపోయిన ట్రంక్ లైన్ పనులు,నూతన తాగునీరు,భూగర్భ డ్రైనేజ్ లైన్ పనులపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న ట్రంక్ లైన్ పనులను ప్రతినిత్యం నా వంతు పాత్రగా పోషిస్తూ అదేవిధంగా మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ సహకారంతో ముందుకు నడిపిన విషయాన్ని గుర్తు చేస్తూ, బిల్లులు చెల్లించినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంపై అధికారులను హెచ్చరించారు. వేంటనే సంబంధిత కాంట్రాక్టర్‌కు జి ఎమ్ గారితో ఫోన్ చేయించి పనులు ప్రారంభించాల్సిందిగా కోరారు.యూజీడీ మరమ్మత్తులు,మాన్‌హోల్స్ సమస్యలు,నూతన నీటి సరఫరా సమస్యలు మరయు వివిధ కాలనీలలో పద్మావతి,చండేశ్వరి,చిత్రసీమ, రాజరాజేశ్వరి,,శ్రీ గాయత్రి నగర్, శివం హిల్స్ వంటి కాలనీల సమస్యలపై స్పెషల్ డిస్కషన్ చేయడం జరిగింది అన్నారు..వస్తున్న వర్షాకాలపు దృశ్య 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత డ్రైనేజ్ లైన్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరడంతో జి ఎమ్ సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.ఈ సమావేశంలో జలమండలి ఏ ఈ రాజు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం,వివి ప్యాడ్‌వేర్ హౌస్ గోడౌన్‌ను పరిశీలించిన ఎన్నికల అధికారులు

**మేడ్చల్- జూన్ 9:(నవభూమి బ్యూరో )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈవిఎం, వివిప్యాడ్ వేర్ హౌస్ గోడౌను ను సోమవారం జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి గౌతంతో కలిసి ఛీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ, జిల్లా ఎన్నికల అధికారి, పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్ హౌజ్ సీల్ తెరిచి గోడౌన్ లోని ఈవిఎం, వివిప్యాడ్ లు భద్రపరిచిన పెట్టెలను పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లను భద్రపరిచిన పెట్టెలను తెరిచి పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లకు సంబంధించి భద్రత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి సిఈఓకు వివరించారు. తనిఖీ అనంతరం వారి సమక్షంలోనే గోడౌన్ తాళం వేసి సీల్ వేశారు.. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**మేడ్చల్- జూన్ 9:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ ఇండస్ట్రీస్ లో శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఈనెల 5 న రాత్రి 8 గంటల సమయంలో డయల్ 100 ద్వారా శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ వద్ద గుర్తుతెలియని మృతదేహం పడినట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా 55 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి మరణించి ఉన్నట్టు గుర్తించారు. బూడిద రంగు చొక్కా, స్కై బ్లూ షార్ట్ ధరించి ఉన్నాడని ఎస్సై అశోక్ తెలిపారు. మృతుడు ఆరోగ్య సమస్యలు, ఇతర సమస్యల వల్ల చనిపోయి ఉంటాడని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రస్తుతం మృతదేహం గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. ఈ మృతుని ఆచూకీ తెలిసినవారు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.

# మాస్కోలో జరిగిన వుషు స్టార్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ 2025-








**కుత్బుల్లాపూర్ - జూన్ 9:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లాశివ 18 ఏళ్లు పైబడిన సీనియర్ విభాగంలో మాస్కో (రష్యా)లో జరిగిన టావోలు ఈవెంట్‌లో (కాంస్య పతకం) గెలుచుకున్నాడు, దీనిలో అనేక దేశాలు పాల్గొన్నాయిఅతని మాస్టర్ వినోద్ కుమార్ శివను అభినందించారుప్రత్యేక ధన్యవాదాలు తెలంగాణ అమెచ్యూర్ వుషు అసోసియేషన్రాష్ట్ర అధ్యక్షుడు %ూ=% ప్రేమ్ రాజ్ సర్జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఒమర్ సర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా రవాణా చేస్తున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

**మాదాపూర్ నవభూమి:** అక్రమంగా డిఫెన్స్ లిక్కర్ బాటిల్, 100 పేపర్ విస్కీ బాటిళ్లను రవాణా చేస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న సంఘటన శేర్‌లింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి లక్ష్మణ్ గౌడ్ వివరాల ప్రకారం డీసీఆర్ఆర్ , శంషాబాద్ డీపీఈవో ఆదేశాల మేరకు శంషాబాద్ ఏఈఎస్ ఆధ్వర్యంలో మియాపూర్ నుంచి బాచుపల్లి వరకు రూట్‌వాచ్‌ను నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా మౌలాలికి చెందిన ఉప్పే మదన్‌మోహన్‌రావు ఎక్స్ సర్వీస్‌మెన్ వాహనాన్ని తనిఖీ చేస్తుండగా అతని వద్ద రూ. 24,300 విలువైన డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు (27), 100 పేపర్స్ విస్కీ బాటిళ్లు లభ్యమయ్యాయని వివరించారు. వీటిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.




# చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## లబ్దిదారులే నిర్మాణకర్తలు

## ఇప్పటి వరకు రూ.99 కోట్లు చెల్లింపులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 9:** పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని వి పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని గృహ ప్రవేశాలకు కూడా సిద్ధమవుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈనెల 2వ తేదీ నుంచి ఈ రోజు వరకు ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 22.64 కోట్ల రూపాయిలను విడుదల చేసినట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పధకానికి సంబంధించి గతవారం రోజుల్లో ఇప్పటి వరకు 1549 ఇండ్లు బేస్‌మెంట్, 481ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 117 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయినవి 9, 877, గోడలు పూర్తి అయినవి1839, స్లాబు పూర్తయిన 388 ఇండ్లకు మొత్తం రూ .98.64 కోట్లు విడుదల చేశామన్నారు.ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వ పర్యవేక్షణ మాత్రమే ఉంటుందని నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదని లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు శ్రీహర్ష ఫౌండేషన్ వినూత్న చర్య

## యువత, విద్యార్థుల మధ్య చైతన్యం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

**కూకట్‌పల్లి, జూన్ 9, (నవభూమి ప్రతినిధి) :** శ్రీహర్ష ఫౌండేషన్ కొత్తగా ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ క్లబ్ కు సంబంధించిన లోగో మరియు వెబ్‌సైట్‌ను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హైదరాబాద్ బర్కత్‌పురాలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ల్యాప్‌టాప్‌లో వెబ్‌సైట్‌ను లైవ్ చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...సాంకేతికతను వినియోగించుకుని సామాజికంగా సేవలందించాలన్న శ్రీహర్ష ఫౌండేషన్ ప్రయత్నం అభినందనీయమన్నారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తే, ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్ష ఫౌండేషన్ డైరెక్టర్ హిమబిందు రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి జీవితంలో రోడ్డు భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అన్నారు. యువత, విద్యార్థుల మధ్య చైతన్యం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం, శిక్షణా మాడ్యూల్స్, వాలంటీర్ నెట్‌వర్క్ లభించనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



